
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 10-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# మర్రిగూడ ఉపాధి హామీలో అక్కరకు రాని పనులు..!?

- నిబంధనలకు విరుద్ధంగా పనులు ఆపై బిల్లులు..!?
- మెటీరియల్ బిల్లులలో వారి చేతి వాటం.. పాత దొండకు కొత్త పైకం..!?
- కాలరాస్తున్న కూలీల హక్కులు, కనీస సౌకర్యాలు కరువు..!?
- నా మాట వినకుంటే మీకు అదే గతిపడుతుంది..పురాణాపూల్ స్టోరీ చెబుతున్న ఆ అధికారి..!?
- ప్రశ్నిస్తున్న విలేకరులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదులు... ఆపై గట్టి ప్రచారం..!?
- ఈ ఆగడాలపై జిల్లా కలెక్టర్ కి వెళ్లిన పిర్యాదు.. మరి కొద్ది రోజుల్లో విచారణ షురూ..



2లో

## తెలంగాణ రాష్ట్ర అడవుల్లో ఆంధ్ర వేటగాళ్ల హల్చల్....!!

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అత్యధిక అటవీ ప్రాంతం గల జిల్లాగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కీర్తి. ఖమ్మం జిల్లా అడవి ప్రాంతంలో అత్యధికంగా గిరిజనులు అడవుల్ని జీవనాధారంగా చేసుకుని జీవనం సాగిస్తుంటారు. అడవిలో లభించే టటువంటి ఉత్పత్తులను సేకరించి మార్కెట్లో విక్రయిస్తూ పోడు వ్యవసాయాన్ని నమ్ముకుని గిరిజనుల జీవనం కొనసాగుతుంది. అడవిలో ఉన్నటువంటి వన్యప్రాణులను ఏమాత్రం హాని చేయకపోగా, అటవీ గిరిజనులు దేవతల లాగా అడవి జంతువులను పూజిస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడవుల్లో బుధవారం అలజడి చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట అడవుల్లో ముగ్గురు వ్యక్తులు తుపాకులతో సంచరిస్తుండడం స్థానిక గిరిజనుల అలజడికి కారణమైంది. వెంటనే గిరిజనులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో తుపాకులతో వచ్చిన వ్యక్తుల ఆటకట్టించారు. తెలంగాణా అడవుల్లో వన్యప్రాణులను వేటాడేందుకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేటగాళ్లు వచ్చారు. నాటు తుపాకులు భుజాన వేసుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడవుల్లో స్వైర విహారం చేస్తుండగా అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.






## నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా..!

- తక్షణమే మోటర్ సీజ్... కనెక్షన్ కట్
- సప్లై సమయంలో లైన్ల వారిగా తనిఖీలు
- రంగంలోకి లైన్ మెన్ నుంచి ఎండీ వరకు
- నల్లా నీటి సరఫరాలో 'లో-ప్రెషర్'కు చెక్...
- ఏప్రిల్ 15 నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్

2లో

# మర్రిగూడ ఉపాధి హామీలో అక్కరకు రాని పనులు..!?





| | | | |
|---|---|---|---|
| Bill No. : 17 | Bill Amount : 6867.47 | Date : 27/11/2024 | Payment : |
| : GRAM PANCHAYAT SARAMPET | | | : 2024-202 |
| Material | Unit Price (In Rupees) | Quantity | (In Rupees) |
| MR7798-Cost of Potting mixture for 6x8 above 5 km up to 25 km (20km lead) | 334.8 | 5.5 | 1841. |
| Bill No. : 17 | Bill Amount : 6867.47 | Bill Date : 27/11/2024 | Date o Payment : |
| : GRAM PANCHAYAT SARAMPET | | | : 2024-202 |
| Material | Unit Price (In Rupees) | Quantity | (In Rupees) |
| MR7490-Cost and transport of proting mixture up to 5km (6"X8") | 613.83 | 5.5 | 3376.0 |
| Bill No. : 18 | Bill Amount : 7466.6 | Bill Date : 27/11/2024 | Date o Payment : |
| : MS SRIRAMA PLASTICS | | | : 2024-202 |
| Material | Unit Price (In Rupees) | Quantity | (In Rupees) |
| MR7401-Cost of poly bags | 185 | 40.36 | 7466. |

| | | | |
|---|---|---|---|
| Work Code : Block plantation horticulture trees (Dragon fruit) for Motam Ra[illegible]u 10217 (3623037011/IF/7182230982) | | | |
| Bill No. : 35 | Bill Amount : 49700 | Bill Date : 22/01/2025 | Date o Payment : |
| : LOCAL | | | : 2024-202 |
| Material | Unit Price (In Rupees) | Quantity | (In Rupees) |
| MR7569-Cost of cement / stone pillars of 10 Height - 15 to 20 cm thickness | 350 | 142 | 4970 |
| Bill No. : 36 | Bill Amount : 50000 | Bill Date : 22/01/2025 | Date o Payment : |
| : LOCAL | | | : 2024-202 |
| Material | Unit Price (In Rupees) | Quantity | (In Rupees) |
| MR7569-Cost of cement / stone pillars of 10 Height - 15 to 20 cm thickness | 350 | 40 | 1400 |
| Bill No. : 36 | Bill Amount : 50000 | Bill Date : 22/01/2025 | Date o Payment : |
| : LOCAL | | | : 2024-202 |
| Material | Unit Price (In Rupees) | Quantity | (In Rupees) |
| MR7839-plant material | 40 | 900 | 3600 |
| Bill No. : 37 | Bill Amount : 5950 | Bill Date : 22/01/2025 | Date o Payment : |
| : LOCAL | | | : 2024-202 |
| Material | Unit Price (In | Quantity | (In Rupees) |

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని మర్రిగూడ మండలంలో ఉపాధి హామీ పనులకు పెట్టింది పేరు.. ప్రజలకు ఖర్చు చేసే రూపాయిలో ముందు వరుసలో నిలబడే మర్రిగూడ నేడు అవినీతికి అంగడి సరుకుగా మారింది..!? గతంలో ఇక్కడ పని చేసిన ఎపిఓ రామచంద్రయ్య బదిలీతో నిజాయితీ కూడా బదిలీ అయ్యిందనే చెప్పుకోవాలి.. ఆయన పిరియడ్ లో అవినీతి రహిత మండలంగా ఉన్న మర్రిగూడ, సోషల్ ఆడిట్ సమయంలో కూడా గల్లా ఎగురవేసిందనే చెప్పుకోవాలి.. నేడు మండలంలో ఆధిపత్యం పోరు, ఉపాధి హామీని సైతం కలుషితం చేసింది..!? నువ్వా నేనా అనే పోటీతత్వంలో మండల వ్యవస్థ దెబ్బతినింది అనడంలో ఏమాత్రం సందేహం లేదు..!? ఈ అలుసును ఆసరాగా తీసుకున్న సిబ్బంది ఎవ్వరికి వారే యమునా తీరే అనే విధంగా తయారయ్యారు.. దీనికి కారణం ఎవరైనా ఉపాధి హామీకి పట్టిన చీడ అనే చెప్పుకోవాలి.. దీర్ఘకాలంగా ఇక్కడే ఉద్యోగం చెయ్యటం, ఇక్కడ ఉన్న లోటుపాట్లను తెలుసుకొని వనరుగా మార్చుకోవటం అంతా, మర్రిగూడ ఉపాధి హామీ పనులపై భారం మోపుతుంది.. ఇప్పటికే అనేక ఆరోపణలు ఎదురుకుంటున్న మర్రిగూడ నేడు జిల్లా స్థాయికి రచ్చకెక్కింది..!? జరుగుతున్న అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేరింది.. ఈ అంశంపై రేపో మాపో విచారణ జరిగే అవకాశం ఉందని సమాచారం..!?

# నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా..!

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నల్లాల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో ఓ అండ్ ఎమ్ సీజీఎం, జీఎం లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ... జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్నరోజులలో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృథా చేయకూడని విజ్ఞప్తి చేసారు. అలాగే నల్లలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. వేసవిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు సాధ్యమైన అన్ని మార్గాలపై జలమండలి ప్రత్యే దృష్టి సారించింది. ఇప్పటి వరకు తాగునీరు సరఫరాలో ఎలాంటి కొరత లేనప్పటికీ కొందరు వినియోగదారుల తీరుతో లో ప్రెషర్ (తక్కువ ఒత్తిడి)తో నీటి సరఫరా సమస్య ఉత్పన్నం కావడాన్ని జలమండలి సీరియస్‌గా పరిగణించింది. నల్లాకు అక్రమంగా మోటర్లు బిగించే కనెక్షన్ దారులపై కొరఢా ఝులింపించాలని నిర్ణయించింది. జరిమానాలు, మోటర్ సీజ్‌కు సిద్ధమైంది. కొందరు నల్లా లకు మోటర్లు బిగిస్తుండటంతో 60 శాతం కనెక్షన్ దారులకు హైప్రెషర్‌తో సమృద్ధిగా నల్లా నీరు సరఫరా, మోటరు లేని 40 శాతం వినియోగదారులల్లో 20 శాతం సాధారణంగా, మరో 20 శాతం లో%-%ప్రెషర్‌తో కూడిన నీరు సరఫరా అవుతుండటంతో మెట్రో కస్టమర్ సెంటర్(ఎంసీసీ)కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటి మాదిరిగానే నల్లా నీటి విడుదలలో సమయ పాలనా పాటిస్తున్నా.. లో ప్రెషర్ ఫిర్యాదుల తాకిడి ఎగబాగుతుండంతో ఇటీవల జలమండలి వాస్తవ పరిస్థితిపై థర్డ్ పార్టీ ద్వారా ఆరా తీసింది. నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటర్లు బిగిస్తున్నట్లు గుర్తించింది. నీటి ప్రెషర్ కోసం కోసం వినియోగించే సాధారణ మోటర్లతోపాటు తాజాగా మార్కెట్‌లో వచ్చిన ఆటోమెటిక్ మెటర్ల కూడా వినియోగిస్తుండటంతో హైస్పీడ్ ప్రెషర్ పెరిగి దిగువ, చివరి కనెక్షన్‌దారులకునీటిసరఫరా అంతంతమాత్రంగా తయారైనట్లు బయటపడింది. నల్లా లకు బిగించే సాధారణ మోటర్లు ఆన్ చేస్తే పనిచేస్తుండగా, ఆటోమేటిక్ మోటర్లు నల్లా సరఫరా ప్రారంభంకాగానే ఆటోమెటిక్‌గా పనిచేయడం ప్రారంభిస్తుండటంతో మిగితా కనెక్షన్లకు ప్రెషర్ కూడిన నీటి సరఫరా సమస్యగా తయారైంది. జలమండలి ద్వారా సరఫరా జరిగే నల్లా నీరు లో ప్రెషర్‌తో కాకుండా ఎప్పటిక మాదిరిగానే సరఫరా జరిగే విధంగా జలమండలి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. రెండు రోజుల క్రితం లో ప్రెషర్ ఫిర్యాదులు అధికంగా గల ఓ అండ్ డివిజన్ 6లోని సుమారు 110 లైన్‌మెన్లతో ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక జూమ్ మీటింగ్ నిర్వహించారు. లో ప్రెషర్ నీటిసరఫరా కారణాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో నీటి సరఫరా, ప్రస్తుతం నీటి సరఫరా ఎంజీడీలు, సమయాల్లో ఎలాంటి తేడా లేనప్పటికి కొన్ని కనెక్షన్‌కు 80 శాతం నీరు, మరికొని కనెక్షన్లకు 20 శాతం నీరు సరఫరా కావడమేమిటని ప్రశ్నించారు. మోటర్లు బిగించే నల్ల కనెక్షన్ల దారులను గుర్తించి, తక్షణమే మోటర్లను సీజ్ చేసి జరిమానా విధించాలని సూచించారు. అదే విధంగా అన్నీ సర్కిల్ సీజీఎం, డివిజన్ జీఎం, డీజీఎం, సెక్షన్ మేనేజర్లతో కూడా జూమ్ మీటింగ్ నిర్వహించి నీరు సరఫరాలో సాధారణ ప్రెషర్ ఉండే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు ప్రత్యేకంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో కార్యాచరణ ప్రకటించారు. వేసవిలో 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' లక్ష్యంగా నాలుగు దశల తనిఖీలకు జలమండలి సిద్ధమైంది. నల్లా నీటి సరఫరాలో లో ప్రెషర్‌కు చెక్ పెట్టి సాధారణ స్థాయి వత్తిడితో నీటి సరఫరా జరిగే విధంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో ఈ నెల 15(మంగళవారం) నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ అమలు శ్రీకారం చుట్టాలని నిర్ణయించింది. క్షేత్ర స్థాయిలో%



# పోషణ అభియాన్ ఆధ్వర్యం లోని పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ అభియాన్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, స్త్రీ ,శిశు సంక్షేమ,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,వైద్య శాఖ,పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ముఖ్యంగా మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత పై , 2. పోషణ ట్రాకర్ లో లబ్ది దారుల రిజిస్ట్రేషన్ ల పై అవగాహన, 3. పోషణలోపు ఉన్న పిల్లలను గుర్తించి పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదుచేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే అవగాహన కార్యక్రమాలు , 4. ఊబకాయాన్ని తగ్గించే విధంగా జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమల ఉద్దేశం అన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు , కౌమార బాలికల ఆరోగ్యాన్ని మెరుగుపరచమే అని అన్నారు. రక్తహీనత , తక్కువ బరువుతో జననాలు , పోషకాహార లోపాలను తగ్గించడానికి లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జిల్లా వ్యాప్తంగా పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు దీని ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు .

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రామంతపూర్ నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు సంబు పాండయ్య గుప్త, ఆధ్యాత్మిక చైర్మెన్ బోనగిరి శ్రీనివాస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కంచం కృష్ణమూర్తి గారు, ప్రధాన కార్యదర్శి నాగరాజు గుప్త, మహిళ విభాగం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ప్రెసిడెంట్ సుజాత గుప్త ,%×ఖీ% ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేశ్ గుప్త, %×ఖీ% కోశాధికారి శ్రవణ్ కుమార్ గుప్త గారు, నాగేష్ గుప్త, శ్రీనివాస్ గుప్త, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహా గుప్త కంచం కిషన్, వంగల సంతోష్, తిరుపతి గుప్త ,రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:యాదగిరిగుట్ట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. లక్షల ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ప్రజాపాలనలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి గుండాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాడిశెట్టి వెంకన్న నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు ఉన్నారు.

## పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

- పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు యశీల్ గౌడ్



భువనగిరి క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా: నిత్యం ధరలు పెంచుతూ పేదలపై బిజెపి ప్రభుత్వం పెనుబారాలు మోపుతుందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్ అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పేద వాడుకునే గ్యాస్ నిత్యవసర సరుకుల్ని రోజురోజుకు పెంచుతూ సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించడం, అయిపోగానే పెంచడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## పలు గ్రామాలలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి
- ఏ గ్రేడ్ 2320, బి గ్రేడ్ 2300, సన్న రకం 500 బోనస్
- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి: ఐకెపి కేంద్రం సిబ్బంది, రైతులు, హమాలీలు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే కొనుగోలు కేంద్రంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవచ్చని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి(పిడి)వై. శేఖర్ రెడ్డి సూచించారు.



# కే ఎన్ మూర్తి పార్థివ దేహానికి ఘన నివాళులు

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల వంశీ రబ్బర్ కంపెనీ కార్మిక నాయకుడు కే ఎన్ మూర్తి వంశి రబ్బర్ కంపెనీ లో కార్మికునిగా 1996 సంవత్సరంలో చేరి అక్కడి కార్మికుల సమస్యల సాధనకై పోరాడి కార్మిక సంఘ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా కొనియాడారు. కే ఎన్ మూర్తి కి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మూర్తి గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుది శ్వాస విడిచారు. కే ఎన్ మూర్తి పార్థివ దేహం పై సిఐటియు జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, సిపిఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, సందగళ్ళ సతీష్ గౌడ్, నాయకులు బందారు నరసింహ, భావాండ్లపల్లి స్వామి, తొర్పునూరి మల్లేష్, ఎమ్ యుగంధర్ రెడ్డి, బి మల్లేశం, కొత్త సత్తయ్య, బత్తుల రమేష్, ఏ వెంకటేశ్వర్లు, గోపాల్ రావు, బాతరాజు గణేష్, బోరం కృష్ణారెడ్డి, ఆమనగంటి శంకర్, కలకుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి లో ఘనంగా ఎన్.ఎస్.యు.ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం



క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి: ఇందిరా గాంధీ యువత రాజకీయంలో రాణించాలనే ఉద్దేశంతో ఎన్.ఎస్.యు.ఐ స్థాపించి 55 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్ అన్నారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ప్రైమరి పాఠశాల నందు ఎన్.ఎస్.యు.ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు బుక్స్ మరియు పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొంగర్ల వినోద్ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ 1971 వ సంవత్సరంలో యువత రాజకీయంలో రాణించాలనే ఉద్దేశంతో ఎన్.ఎస్.యు.ఐ నీ స్థాపించడం జరిగిందని అన్నారు. బుధవారం నాటికి 55 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి దశలో పని చేసిన ఎందరో రాష్ట్ర నాయకులుగా, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఎదగడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు కోట సుందర్, సంపతీ, మహేష్, పుట్టల సాయి, బన్నీ, అఖిల్, సందీప్, తదితరులు పాల్గొన్నారు...

# గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి

### సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పరశురాములు



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ పులిజాల పరశురాములు డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణం మహబూబ్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పరశు రాములు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి పెట్రోలు, డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ కు రెండు రూపాయలు, వంట గ్యాస్ పై రూ.50 పెంచి పేద ప్రజలను నిండా ముంచుతుందని అన్నారు. ఇప్పటికైనా పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గడ్డం శ్రీనివాసులు, నేరటి రాజు, రామస్వామి, దుబ్బ ప్రశాంత్, పోలె రాజు, గంజి శివుడు, భూపాల్, మైబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎన్ ఎస్ యు ఐ అలుపెరగని పోరాటం

**కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రజా, నిరుద్యోగ, విద్యార్థుల సమస్యలపై ఎన్ ఎస్ యు ఐ అలుపెరుగని పోరాటం చేస్తూ వస్తోందని ఎన్ ఎస్ యు ఐ కడ్తాల్ మాజీ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో బుధవారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, పీసీసీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్యుఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు గంటా ప్రవీణ్ గౌడ్ అధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ మండల మాజీ అధ్యక్షుడు షాబ్బుద్దీన్ తో కలిసి జెండా ఆవిష్కరించి పలు సేవా కార్యక్రమాలు చేశారు. నిరుద్యోగుల సమస్యలు, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తు 54సంవత్సరాలు పూర్తి చేసుకొని 55వ వసంతంలో అడుగు పెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1970లో కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో అధ్యయన పోరాటం నినాదంతో స్వాతంత్ర ప్రజాస్వామ్యాల సోషలిజం ఆశయ సాధన కోసం ప్రతి భారత పౌరుడికి ప్రభుత్వమే ఉచిత విద్య అందించాలని, చదువుకున్న ప్రతి ఒకరికి ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ తో ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేస్తుందని అన్నారు. తెలంగాణలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సంక్షేమపాలన సుస్థిరపాలన ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నిటిని పరిష్కరించామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే 65 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. రాబోయే రోజుల్లో కూడా మిగతా ఉద్యోగాలన్నీ కూడా భర్తీ చేసి విద్యార్థులకు నిరుద్యోగులకు శుభవార్త అందిస్తామని అన్నారు. విద్య ప్రవేటికరం, కార్పొరేటీకరణలకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఎన్ ఎస్ యు ఐ నాయకులందరూ గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు గెలవడానికి ఏ విధంగా కృషి చేశామో రాబోయే లోకల్ బాడీ స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగీర్ అలి, సత్యం యాదవ్, హీరాసింగ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్యామ రాజేష్, ఎన్ ఎస్ యు ఐ మాజీ నియోజకవర్గ అధ్యక్షులు పరుష రామ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్, మండల అధ్యక్షులు బోసురవి, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, కర్రోళ్ల బా రమేష్, రామకృష్ణ, తులసి రామ్, మహేష్, గొసుల మల్లేష్, దర్శన్, పవన్, మహి, విజయ్, జశ్వంత్, దినేష్, ఆసిఫ్, శివ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా కొనసాగుతున్న 'పది' మూల్యాంకనం

**డిఇఓ రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతుందని, నేటి వరకు 32.63 శాతం ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి మూల్యాంకన ప్రక్రియలు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. గదుల్లో జరుగుతున్న మూల్యాంకనం ప్రక్రియను ఆయన పరిశీలించి అత్యంత జాగ్రత్తగా చేయాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను, అత్యంత పరిస్థితిలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్సకు సంబంధించిన మందులను ఆయన పరిశీలించారు. బుధవారం మూల్యాంకనం మూడో రోజుకు రెగ్యులర్ విద్యార్థుల పరీక్ష పేపర్లు తెలుగు 6761, హిందీ 6089, ఇంగ్లీష్ 4144, లెక్కలు 7175, ఫిజికల్ సైన్స్ 8331, బయోసైన్స్ 5098, సోషల్ 5908 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం వరకు మొత్తం 43898 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు తెలిపారు. అత్యంత పకడ్బందీగా జాగ్రత్తగా మూల్యాంకనం ప్రక్రియను సజావుగా జిల్లాలో సజావుగా జరుగుతుందని డిఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, యాదగిరి కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతాదేవి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మడిదల మండల నూతన ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ నాయకులు

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలానికి నూతన ఎమ్మార్వోగా పరమేశం ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు ఎం. నరేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపిటిసి గోవర్ధన్ గౌడ్, మాజీ సర్పంచ్ తులసి దాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన్ని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి, సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మేకల యాదగిరి, ఆకుల ఆంజనేయులు, లలిత, నాయకులు మద్దటి వీరస్వామి, సంతోష్ రెడ్డి, ఖాజా పాషా, సంఘం కుమార్, యాదగిరి, హరీష్, మంగలి మురళి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు...!

**మైతాభ్ ఖాన్ గూడ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు పై ఎస్సై అవగాహన...!**

**సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు,దాతలు సహకరించాలి..!**

**నవాబ్ పేట్ ఎస్సై కే. అరుణ్ కుమార్...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని నవాబ్ పేట్ ఎస్సై కే.అరుణ్ కుమార్ అన్నారు.బుధవారం నవాబ్ పేట్ మండలం మైతాభ్ ఖాన్ గూడ గ్రామంలో ఎస్ఐ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలియజేశారు.రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ దతాయని అన్నారు.గ్రామంలోని ప్రధాన రహదారులు,చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్ చారి,సిబ్బంది,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల వస్తువులపై ధరలు విపరీతంగా పెంచిందని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు 130.5 శాతం పెంచటంతో పాటు సబ్సిడీని ఎత్తివేసిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిలిండర్ పై 50 రూపాయలు పెంచిన ధరలను తగ్గించాలని తాసిల్దార్ ఇబ్రహీం కు వినతి పత్రం అందజేశారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులు లాభపడేలా చేయాలి గాని వంటగ్యాస్ ధరలు పెంచడం వల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు, సాధారణ వినియోగదారులతో పాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పైన పెద్ద భారం పడుతుందని.. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ రాష్ట్రంలో వినియోగదారులపై ప్రతి సంవత్సరం%శ% 400 కోట్ల భారం మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గురిజాల పరశురాములు, నాయకులు చిలక బాల్రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ మార్చాల ఎక్స్ ఎంపిటిసి కడల సంతోష్ మల్లేష్, కల్వకుర్తి పార్టీ జనరల్ సెక్రటరీ డొక్కు లింగమయ్య, నాయకులు కే. శ్రీను, జంగయ్య లింగం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు.బుధవారంమండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించినున్న సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కృషితో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు.గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రు ప్రసాద్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు బయ్య గంగయ్య గాజుల అశోక్ డిసిసి కార్యదర్శి గూగులోతు కృష్ణ నాయక్ మండల ఉపాధ్యక్షులు తోణుకునూరి సైదులు గౌడ్ బంటు బద్రి పాల్వాయి కార్తీక్ వెంకన్న పాల్వాయి పరశురాం దేవరకొండ సాయి మహేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వమే అలంకరించాలి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు త్వరలో జరగనున్న సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాలలోని గ్రామాలలో ఉన్న విగ్రహాలకు రంగులు,అలంకరణ బాధ్యతలను జిల్లా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసే విధంగా జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు, ములుగు జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యుడు రాజమల్ల సుకుమార్ బుధవారం ప్రకటన ద్వారా కలెక్టర్ ను కోరారు.గతంలో కృష్ణ ఆదిత్య కలెక్టర్ గా పని చేసిన ఐదు సంవత్సరాల కాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు రంగులు, అలంకరణ చేయాలని డిపిఓకి ఆదేశాలు జారీ చేశారని అదేవిధంగా త్వరలో జరగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలకు డిపిఓకి ఆదేశాలు జారీ చేసి విగ్రహాలకు రంగులు,అలంకరణ చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

# నూతన ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ప్రజా ప్రతినిధులు



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** గుమ్మడిదల మండలానికి కొత్తగా నియమితులైన ఎమ్మార్వోను మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, బుచ్చకృష్ణారెడ్డి, రామక్కపేట భాస్కర్ రెడ్డి, దోమడుగు బాల్రెడ్డి, సరెడ్డి భిక్షపతి రెడ్డి, మంద చంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా అధికారులతో సాన్నిహిత్యం పెంచుకుని, ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.

# బీరంగూడ నుండి రుద్రారం వరకు బీఆర్ఎస్ పాదయాత్ర

- ముఖ్య అతిథులుగా హాజరైన మాజీమంత్రి హరీష్ రావు
- హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- గుమ్మడిదల మండలం బీఆర్ఎస్ నాయకులు



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి :** పటాన్ చెరు నియోజకవర్గంలోని బీరంగూడ కమాన్ నుండి రుద్రారం గణేష్ దేవాలయం వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పటాన్ చెరు బీఆర్ఎస్ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ సింధు సంయుక్తంగా నిర్వహించారు. పాదయాత్ర ముగింపు అనంతరం గణేష్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కుబడులు చెల్లించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, పొన్నబోయిన వేణు, వెంకటేష్ గౌడ్, తుపాకుల రాజు, నరహరి, రుక్మారెడ్డి, సదానంద రెడ్డి, గోపాల్, ఆంజనేయులు, మురళి, అశోక్, వినోద్, వాసుదేవ రెడ్డి, దర్గా శ్రీనివాస్, సూర్యనారాయణ, సత్తయ్య, శేఖర్ గౌడ్, చంద్రారెడ్డి, యాదగిరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి: రాజ్ కుమార్ రెడ్డి

- రూ.1.35 లక్షలతో సజనాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్
- డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో రాజ్ కుమార్ రెడ్డికి దారి పొడువున ఘన స్వాగతం



**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం సజనాపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ ఘనంగా జరిగింది. అదే విధంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ముందు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభాన్ని బుధవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థులంతా కలిసి ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణం చేపట్టారని, ధ్వజస్తంభ నిర్మాణానికి సహకరించాలని తమను కోరిన వెంటనే రూ.1.35 లక్షలతో ధ్వజస్తంభ నిర్మాణాన్ని చేపట్టి దేవాలయ నిర్వాహకులకు అందజేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి తమను ఆహ్వానించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలంతా ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని కోరారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరైన రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, గ్రామస్థులు శాలువలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు సి.మాణిక్యప్ప, కనకప్ప, నర్సప్ప, వెంకటేష్, షరీఫ్, ఫౌండేషన్ సభ్యులు గద్దం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, వై.సంతోష్, అశోక్, ఎం.సంతోష్, నందుకుమార్, చామకూర నగేష్, ప్రవీణ్, విజయ్, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాణికేశ్వరి మాత ఆలయంలో పూజలు

సజనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మాణికేశ్వరి మాత ఆలయానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి రూ.50 వేలను విరాళంగా ఇచ్చారు. నిర్మాణంలో ఉన్న దేవాలయంలో బుధవారం రాజ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవాలయాన్ని సందర్శించిన రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ నిర్వాహకులు ఆనంద్, మహిళలు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

మండలంలోని గట్ రెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా దేవాలయాన్ని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, సాయిరెడ్డి, బుగ్గప్ప, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, ఐరపల్లి రాంరెడ్డి, హన్మంతు, తిమ్మారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సలీమాకు ఆర్థిక సహాయం అందించారు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండలం గుండ్ల సింగారం గ్రామానికి చెందిన ప్రమాదవశాత్తు గాయపడి, అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ సలీమా కుటుంబానికి సెర్ప్ ద్వారా స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సిఎస్ఆర్ కార్యక్రమం కింద 25000 రూపాయల చెక్ ను తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈనాటి కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ఎం శివ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీవో సునీత,ఏపీఎం రమణాకర్,ఏయం సతీష్,సీసీ సరస్వతి, వివోఏ ఉమా రెడ్డి, బండపల్లి సాగర్,పసుల అశోక్ యాదవ్, బూరెడ్డి మధుసూదన్ రెడ్డి బండపల్లి మహేష్, సాయి,మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కఎన్ ఎస్ యూ ఐ నాయకులు కృషి చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. ఎన్ఎస్ యూ ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిపిఎల్ చౌరస్తా లో విద్యార్థి నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ స్థాపకులు, భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పార్చన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్ ఎస్ యు ఐ 55 ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది. ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసుకురావాలి అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మొదట విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా ఏజెండాగా పెట్టుకొని పని చేస్తున్న కార్యకర్తలకు, విద్యార్థులకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఎన్ ఎస్ యు ఐ సైనికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ చారిత్రాత్మక రోజున, విద్య, సమానత్వం, ప్రజాస్వామ్య ఆదర్శాల ద్వారా విద్యార్థులను శక్తివంతం చేయడానికి దివంగత ఇందిరా గాంధీ దృష్టి నుండి పుట్టిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా మేము జరుపుకుంటున్న అందుకు మాకు ఎంతో ఆనందం గా ఉంది అన్నారు. అలాగే అందరికీ సరసమైన,



నాణ్యమైన విద్య కోసం ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగా ఎన్ ఎస్ యు ఐ నిలుస్తుంది అని తెలిపారు. అలాగే, విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్.ఎస్.యూ.ఐ ఎల్లప్పుడూ ముందుండిందని, నిరుద్యోగ సమస్య, ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని గొల్ల జాన్ తెలిపారు. "ఎన్.ఎస్.యూ.ఐ ఒక్క రాజకీయ వేదిక కాదు, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొంగునూరి కిషోర్ రెడ్డి, తెలంగాణ ఎన్ఎస్యుఐ నాయకులు కె.పృథ్వీ, ఎం.సాయి కిరణ్, అనూప్ ఉనియాల్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌనీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బిల్లా, శ్రీశైలం యాదవ్, టోనీ తదితరులు పాల్గొన్నారు.

# పదునైన ఆయుధంతో అన్నను చంపిన తమ్ముడు

**వాజేడు, ఏప్రిల్ 09, క్రైమ్ మిర్రర్ న్యూస్:** అన్నను పదునైన ఆయుధంతో పొడిచి చంపిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల కొత్త టేకులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. వెంకటాపురం సీఐ బందారి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల కొత్త టేకులగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి సమయంలో వాసం బుల్లబ్బాయి(ఆకాష్)(25) మద్యం సేవించి ఇంట్లో వారితో గొడవపడి తన అన్న అయిన మృతుడు వాసం విజయబాబు(30) అనే అతనితో ఘర్షణపడి అతనిపై దాడిచేసి పదునైన ఆయుధంతో విజయబాబు నుదుటిపైన, ఎడమవైపున కన్నుపై భాగంలో, మీసం మీద మూడుచోట్ల





పొడవగా విజయ బాబు తీవ్రమైన గాయలతో తీవ్ర రక్తస్రావమై అపస్మారక స్థితిలోకి వెళ్ళగా, స్థానికులు 108 అంబులెన్స్ కి కాల్ చేయడంతో అంబులెన్స్ సిబ్బంది మృతుడిని పరీక్షించగా అతను అప్పటికే మరణించినాడని తెలపడంతో, మృతుని చిన్న తమ్ముడు అయిన వాసం రాజేంద్రప్రసాద్ బుధవారం పేరూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# కూకట్ పల్లి నియోజకవర్గం సమస్యలపై ఈటెల రాజేందర్ కు వినతిపత్రం అందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్ లలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, కెపిహెచ్బి కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జి. రమేష్, పిట్ల మనోహర్, కొత్తూరి రమేష్, డివిజన్ అధ్యక్షులు ఎర్రస్వామి, కిరణ్ కుమార్ మహిళా నాయకులు శివరంజని, శ్రీలత, రూప తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట న్యూస్ :నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ నాగరాజు కు డాక్టరేట్

**రామన్నపేట క్రైమ్ మిర్రర్:** హిందీ దళిత్ కహనియో మే ఛత్రిత్ దళిత్ జీవన్ కా యతార్థ్ (1980 –2010 )కే సందర్భ్ మే.అను అంశం పై హిందీ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ మాయాదేవి వాగ్మారే మార్గదర్శకంలో పరిశోధన పూర్తి చేసినందుకు నాగార్జున స్కూల్ కరెస్పాండెంట్ నాగరాజు నకిరేకంటి కు ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది.వ్యవసాయ ఆధారిత కుటుంబనేపథ్యంలో నాన్నకు



చేదోడుగా ఉంటూ స్థానికంగా పాఠశాల విద్యాభ్యాసం మొదలుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట లో డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులపై ఆసక్తితో పీజీ కాలేజ్ సికింద్రాబాద్,ఓయూలో ఎం.ఏ హిందీ పూర్తి చేసి పిహెచ్.డి లో సీట్ పొందడం జరిగింది.యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా సామాజిక న్యాయ పోరాట ఉద్యమాల్లో,మలిదశ తెలంగాణ సాధన ఉద్యమం వంటి సుదీర్ఘ పోరాటాల్లో చురుకైన భాగస్వామిగా విద్యార్థి రాజకీయాల్లో ముందుంటూనే పరిశోధన కొనసాగించారన్నారు.కుటుంబ సభ్యుల ప్రోత్సాహం,మిత్రుల సహకారంతో ఊరికి దూరంగా ఉంటూ కష్ట నష్టాలకు నిరుత్సాహపడకుండా,ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పట్టుదలతో శ్రమించి పిహెచ్.డి పూర్తి చేశానన్నారు.స్థానికంగా చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి గాను నాగార్జున స్కూల్ స్థాపించడం జరిగిందన్నారు.పిహెచ్.డి పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నాగరాజు డాక్టరేట్ పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,మిత్రులు హర్షం వ్యక్తంచేశారు.

# చెరువు మరమ్మత్తుల పనులు ప్రారంభం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో 1 కోటి 18 లక్షల రూపాయలతో ఊర చెరువు మరమ్మతు పనులను తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడి పాటి లక్ష్మి నర్సింహ, జిల్లా కాంగ్రెస్ నాయకులు %డ%మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, వనమా వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు ,సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్దన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్ మర్రి శ్రీకాంత్ ,నడి%శీ%పల్లి గోపాల్, గుత్తా రవీందర్ రెడ్డి ,మేడబోయిన శ్రీను, గంగాపురం%శీ% వెంకన్న,అనంతుల శంకర్, నడి%శీ%పల్లి నర్సింహ, పెద్దగోని మల్లయ్య ఏలికట్టె గ్రామ మాజీ ఉప సర్పంచ్ సాగర్ల యాదయ్య ఉయ్యాల నవీన్, బద్దుల యాదయ్య, జల్లెల నర్సింహ ,రవి మరియు తదితరులు పాల్గొన్నారు.





## బాటసారులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయి

**కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** చలివేంద్రాలు పెట్టడం వల్ల బాటసారిలకు ఎంతో ఉపయోగపడతాయని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం జనసైనికులు సలాది శంకర్, పుప్పాల అంజి, సుంకర సత్యసాయి ల ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం లోని రమ్య గ్రౌండ్ సెంటర్ వద్ద కేపిహెచ్బి మూడవ ఫేజ్లో లో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రం ప్రారంభించారు. ప్రత్యేక అతిధులుగా మోతెపల్లి భరత్ కుమార్, తోట రమేష్, అట్లూరి దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగ ప్రేమ కుమార్ మాట్లాడుతు గత ఐదు సంవత్సరాలుగా రమ్య గ్రౌండ్ సెంటర్లో చలివేంద్ర ద్వారా వేసవి ఎండలలో అలసిన బాటసారులకు మజ్జిగ, చల్లటి నీరు అందించిన జన సైనికుల సేవా దృక్పదమునకు అభినందిస్తూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ని అన్ని డివిజన్ లలో ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, నాగేంద్ర, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, భరత్, రాము, సుబ్బు, వాసు, స్వామి, దొరబాబు, పోలేబోయిన శ్రీనివాస్,మండల రమేష్, పులగం సుబ్బు, వీర మహిళలు యాల్లా శిరీష, అనిత, గాలి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్టంలో మొట్టమొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి పేదవాడికి ప్రాణమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రారంభించబడిందని ఇది దేశంలోనే మొట్టమొదటిది అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం వ్యక్తమవుతోంది అన్నారు. సన్న బియ్యం లబ్దిదారుడు బాలనగర్ కు చెందిన రవి ముదిరాజ్ ఆహ్వానం మేరకు బుధవారం బండి రమేష్ పాటు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రవి గృహంలో సన్న బియ్యం భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదవాడి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధుసూదన్, లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ, పాల్గొన్నారు.



# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రౌడీ షీటర్లకి సీఐ నరసింహ రాజు కౌన్సెలింగ్

**శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు**



**బాలానగర్, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు బుధవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 5 మంది రౌడీషీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు బాలానగర్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, భవిష్యత్తును, కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు సీఐ హితవు పలికారు. ఇందులో ఎస్ఐలు రాంనారాయణ్, సరితా రెడ్డి, వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్ర జెండా ముద్దుబిడ్డ నర్రా రాఘవరెడ్డి



- ☐ రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా పాటల సీడి ఆవిష్కరణ,
- ☐ విగ్రహానికి పూలమాల నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జన హృదయ నేతగానే కాకుండా ప్రజా కళాకారుడి గా ప్రజల సమస్యల పరిష్కారానికి జీవితం అంతా కృషి చేసిన కా, నర్రా రాఘవరెడ్డి సేవలు మరువలేనివి అని సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ అన్నారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నర్రా రాఘవరెడ్డి పేరున కవి ఏబూషి నర్సింహా రాసిన పాటల సీడీని బుధవారం నాడు ఆవిష్కరించిన సభలో ఆయన మాట్లాడారు. రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో గేయ రచయిత అంబటి వెంకన్న తో పాటు పాల్గొని ఆవిష్కరించారు.పల్లెలలో ప్రజల బాధలు కళ్ళార చూసిన రాఘవరెడ్డి పల్లె సుద్దుల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచేవారని కొనియాడారు.చట్ట సభల్లో ప్రజల గొంతు వినిపించిన రాఘవరెడ్డిని ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మరిచిపోలేరని చెప్పారు.రాఘవరెడ్డి పేరున పాట వ్రాసిన ఏబూషి నర్సింహా ను,పాట సిడీ కి సహకారం అందించిన నర్రా ప్రవీణ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి లను ఆయన అభినందించారు.రచయిత అంబటి వెంకన్న మాట్లాడుతూ ప్రజల పక్షపాతి, ఎర్ర జెండా ముద్దుబిడ్డ నర్రా రాఘవరెడ్డి గురించి ఎంత చెప్పినా తక్కువే అని అన్నారు.చింతపల్లి క్రిష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్,జిట్ట సరోజ, నర్రా ప్రవీణ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి,బూరుగు గోపి క్రిష్ణ మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి,నర్రా కిశోర్ రెడ్డి,రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, బూరుగు శ్రీను, శంకర్, క్రిష్ణ వేణి, విజయ్ కుమార్, రాచకొండ అండాలు, రమేష్, శేఖర్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**వెలిమినేడు గ్రామంలో రాఘవరెడ్డి వర్ధంతి వేడుకలు**

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోదివంగత సిపిఎం నేత కా, నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పలువురు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్,నెలికంటి నర్సింహా,అరూరి శంభయ్య, వెంకట్రామయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని యరుగండ్లపల్లి గ్రామ పంచాయతీ నందు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి ఆధ్వర్యంలో ప్రారంభించారు. మర్రిగూడ మండల తహసీల్దార్ ఐక్క శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలుసంజీవరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ లు కలిసి రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని, మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తాలు మట్టి పెల్లలు లేకుండా, వడ్లు ఆరబెట్టుకుని రావాలని అధికారులు సూచించారు.. ఏ గ్రేడ్ రకం వడ్లకు 2320 రూపాయలతో పాటు క్వింటాకు 500 రూపాయలను ప్రభుత్వం బోనస్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు పాశం సురేందర్ రెడ్డి, మేతరీ యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్ , పిఏసిఎస్ డైరెక్టర్ బాయికాడి కొండల్, మాజీ సర్పంచ్ లు, మాదెం వెంకటయ్య, లూర్దయ్య, వెన్నమళ్ల నర్సింహ, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పొనుగోటి శేఖర్, బిక్షమాచారి, మండల నాయకులు, మాతంగి నవీన్, మారనేని ప్రశాంత్, సీత యాదయ్య, నీలా యాదయ్య, దామెర సత్తయ్య, కాకుళవరం నరేందర్ రెడ్డి, ఎండి ఇబ్రహీం, కాకులవరం ప్రదీప్ రెడ్డి, మేతరీ శంకర్, అవంచల వెంకటేష్, సిలువేరు యాదయ్య, గ్యార వెంకటేష్, అగ్గిరాములు, మండలగ్రామ నాయకులు, రైతులు, గ్రామ సెక్రటరీ శ్రవణ్ కుమార్, ఏఈవో శ్రీలత, ఏపీఎం వెంకటేష్ , సీసీ శ్రీశైలం, సంఘబంధం అధ్యక్షురాలు బొజ్జ రమ్య, వడ్డేపల్లి సత్తమ్మ, వీబీకె బొమ్మిడి యాదయ్య, వనపర్తి శోభ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దివంగత నేత ఆలె నరేందర్ వర్ధంతి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల నరేంద్ర పార్క్ లో దివంగత నేత, టైగర్ ఆలే నరేంద్ర 11వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బల్మూరి రంగారావు నరేందర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం అధ్యక్షులు పుట్టా శివశంకర్, వెంకటేష్ గౌడ్, కుమార చారి, నరసింహారావు, ఆర్కే చారి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** నూతనకల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ గిరిధర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాలలో పండించిన ధాన్యాన్ని అమ్మి మద్దతు దార పొందాలని కోరారు.నాణ్యమైన ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బి గ్రేడ్ ధాన్యానికి 2300 మద్దతు ధర వస్తుందని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తాహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.సునీత, ఏపీఎం రమణాకర్, సీసీలు ముత్తయ్య సరస్వతి,వివోఎ భాగ్యలక్ష్మి,లింగాల సత్తయ్య,గీత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్ యుఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-వేగినాటి ఉదయ్ కుమార్



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఎన్ఎస్ యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఖమ్మం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం సంజీవ్ రెడ్డి కార్యాలయంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పిసిసి సభ్యులు మొహమ్మద్ జావేద్ లు హాజరై ఖమ్మం సంజీవ్ రెడీ భవనంలో ఎన్ఎస్ యుఐ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఎన్ఎస్ యుఐ ప్రెసిడెంట్ వేగినేటి ఉదయ్ ఖమ్మం నగర అధ్యక్షుడు పేరం యశ్వంత్ వర్ధన్ లు మాట్లాడుతూ ఎన్ఎస్ యుఐ 55 ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది. ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసుకురావాలి అన్నారు. విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్ఎస్ యుఐ ఎల్లప్పుడూ ముందువుండి నిరుద్యోగ సమస్య ఫీజుల భారం విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఎన్ఎస్ యుఐ ఒక్క రాజకీయ వేదిక కాదు.ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ నాయకులు పజాల్ టౌన్ నాయకులు గణేష్ త్రినేశ్ యశ్వంత్ రఫీ పండు పతదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

అబ్దుల్లాపూర్ :పేదలపై భారం మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం దురదృష్టకరమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి ఎక్స్ రోడ్ చౌరస్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ, (సిపిఐ) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను నశించాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న పెరిగిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరిసింగ్ నాయక్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు ధూపం నిరంజన్, పొన్నాల యాదగిరి, డవుల రాములు, జాత, దేవమ్మ, అనసూయ, ప్రియా, అన్నపూర్ణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటి మణిదీపం... ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులకు స్వీట్స్ పంపిణీ

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి ఎస్సీ కాలనీలో మా ఇంటి మణిదీపం అనే కార్యక్రమంలో భాగంగా ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులను నేలకొండపల్లి మండల అధికారులు ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రవి బాబు ఎంపీడీవో ఎర్రయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్స్ పంచాయతీ కార్యదర్శి ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్ఎస్ యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు బోడ జయరాజు ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,పార్టీ సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి వీరస్వామి, ఎడ్ల నరేష్, యూత్ గౌరవ అధ్యక్షుడు జంగం భానుచందర్,పల్లె శోభన్,కాటూరి నాగయ్య,చందా మల్లయ్య, దాసరి ఎల్లయ్య, ఎల్.పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### సీఐ కె నాగరాజు, ఎస్సై ఎన్ ధర్మ

### రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు , పాల్గొన్న పోలీస్ కళాబృందం

చిట్యాల క్రైమ్ మిర్రర్: రోడ్డు ప్రమాదాల నివారణకు మిషన్ ట్రిబుల్ ఆర్ (రోడ్డు సేఫ్టీ,రోడ్డు రూల్స్,రోడ్డు రెస్పాన్సుబులిటీ) కార్యక్రమం ద్వారా చిట్యాల మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి సీఐ కే నాగరాజు చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఏదైనా కార్యక్రమానికి వెళ్ళాలంటే ముందుగానే బయలుదేరడం మంచిది అన్నారు. వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు చూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రమాదాలు గురైనప్పుడు సి.పి.ఆర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ కే నాగరాజు , ఎస్సైలు ఎన్ ధర్మ, వెంకటేశ్వర్లు, పోలీసు కళా బృందం, స్థానికలు 100 మంది పాల్గొన్నారు.

# యువ చైతన్య సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్





సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 09(క్రైమ్ మిర్రర్): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు జరుగుతున్నది ముఖ్య ఉద్దేశం ఏందంటే డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ వద్దు మన కుటుంబాల ఆరోగ్యం ముద్దు అనే నినాదంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్రను నిర్వహించడం జరుగుతోంది యాత్ర 7 రోజులు 55 గ్రామాలు 250 కిలోమీటర్లు మేర ఈ యాత్ర జరగబోతోందిఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను స్థానిక ఎస్ఐ జగన్ , మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి , మండలం పిహెచ్సి డాక్టర్ రహీనా పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాలను భవిష్యత్తులో ఇంకా కూడా నిర్వహించాలని కొన్ని గ్రామాలలో యువత చెడు మార్గం వైపు పయనించకుండా ఉండాలని కుటుంబ బాధ్యతలను యువత నడిపించాలని వారు అన్నారు. ఈ డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ల వల్ల కుటుంబాలు ఇంకా వెనుకబడే పరిస్థితి ఏర్పడుతుందని యువత ఇంకా కూడా పెడదారులు పడుతున్నారని యువజన సంఘంగా మీరు మీతో పాటు మేము కూడా అవేర్నెస్ ప్రోగ్రాం లో భవిష్యత్తులో నిర్వహిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షుల దొంతగొని అమరేందర్ గౌడ్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గాజుల మహేష్, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కమిటీ సభ్యులు సూర్వి కిరణ్, డివైఎఫ్ఐ నాయకులు జోకు మహేష్,బోయిన మల్లేష్, ఐత రాజు లింగాస్వామి, కొత్త మహేష్,ముంత సాయి, తదితరుల పాల్గొన్నారు.

# రేషన్ షాపులను కాంగ్రెస్ పార్టీ ఆఫీసులుగా మార్చారు

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఆరోపణ



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 09: ప్రభుత్వం రేషన్ షాప్ ల దగ్గర కాంగ్రెస్ ఫ్లెక్సీలనుపెట్టి వాటిని కాంగ్రెస్ ఆఫీసులుగా మార్చారని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ఆరోపించారు. సన్న బియ్యం పేరుతో వాటిని కాంగ్రెస్ ఆఫీసులుగా మార్చారని అన్నారు. రేషన్ షాపుల దగ్గర కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు పెట్టడాన్ని ఖండిస్తున్నట్లు ఆమె చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ప్రజా స్వామ్యా న్ని ఖూనీచేస్తున్నారని చెప్పారు. సన్నబియ్యం లో నూకలు వాటితోపాటు దొడ్డు బియ్యం వస్తున్నాయని అన్నారు. ప్రజాపథంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సునితారెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వాటిలో అన్ని సదుపాయాలు కల్పించాలని, వడ్లు వెంటనే తూకం వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, తంగేడు పల్లి ఆంజనేయులు, సి.ప్రసాద్, తౌంట వినయ్, సద్దాం, సాయి, సమీర్, సాకేత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రుస్తుంపేట లో వీధి కుక్కల స్త్వైర విహారం

### స్కూల్ పిల్లలు క్రికెట్ ఆడుతున్న సమయంలో కుక్కల దాడి

### 12 సంవత్సరాల బాలుడి పై దాడి మూకుమ్మడిగా దాడి చేసిన వీధి కుక్కలు

### చికిత్స నిమిత్తం ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 09: నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామంలో సంధిల అభిలాష్ అనే 12 సంవత్సరాల బాలుడు పై వీధి కుక్కల గుంపు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. తన మిత్రులతో ప్లే గ్రౌండ్లో క్రికెట్ ఆడుతుండగా అటువైపుగా వచ్చిన కుక్కల గుంపు అభిలాష్ పై దాడి చేయగా అతని మిత్రులు భయపడి పక్కకు వెళ్లారు. ఒంటరిగా ఉన్న అభిలాష్ పై నాలుగు కుక్కలు ఒకేసారి దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. విషయం తెలుసుకున్న అతని అన్న వెంటనే అక్కడికి వెళ్లి కుక్కల నుండి తన తమ్ముడి ని విడిపించాడు. తన తమ్ముని గాయలను చూసి వెంటనే తల్లిదండ్రులకు తెలియజేశానని తెలిపారు. గాయపడిన అభిలాషను వెంటనే నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్ల సలహా మేరకు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన బాలునికి చికిత్స అందిస్తున్నారు.



# వృద్ధులైన తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలి

## యంయస్పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 09: హత్నూర మండలంలో గత కొద్దికాలం నుండీ తల్లిదండ్రులపై కన్నకొడుకులే కాల యముడిలాగ ప్రణాలు తీయాడానికైనా వెనుకడంలేదని యంయస్పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ ఆవేదన వ్యక్తంచేశారు. నవమాసాలు మోసి కనిపెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులపైనె రాక్షసత్వాన్ని చూపిస్తున్నారని అన్నారు. ఎండ అనక వాననక కాయకష్టము చేసి సంపాదించిన ఆస్తిపై కన్నేసిన కసాయి కొడుకులు కోడండ్లు వృద్ధ తల్లిదండ్రులపై మమకారాన్ని మరిచిపోయి కన్నా పేగుబంధాన్ని మరచి బుక్కెడు బువ్వ కూడ పెట్టక ప్రతిరోజు మనోవేదనకుగురిజేస్తూ భయపెడుతున్నారని ఆవేదన చెందారు. ఆస్తిని కొడుకుల పేరున రాయాలని తల్లిదండ్రులను కొడుతూ చివరికీ ప్రాణాలు తీయాడానికైన వెనుకాడడంలేరని ఆవేదన చెందారు. దాడికి గురైనా వృద్ధా తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించిన వారికి బరోస కల్పించడంలెదని ఈ వయసులో వారి బాధలు ఎవరికీ చెప్పుకోవాలని బోరున విలపిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పోలీసులను ఆశ్రాయించిన వృద్దులకు రక్షణ కల్పించి దాడులకు పాల్పడ్డ కొడుకులపై చట్ట పరమైన కఠినచైర్యలు తీసుకొని తల్లిదండ్రులకు, కొడుకులకు కౌన్సిలింగ్ కల్పించి ప్రేమ ఆప్యాయలతో ఆనందంగా ఉండేవిదంగా ప్రోత్సాహించాలని పోలీస్ యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యంఅర్పీయస్ మండల ఇంచార్జ్ నల్లొల్ల మొగులయ్య మాదిగ చిలఫ్ చెడ్ మండల ఇంచార్జ్ ఆశనోళ్ల దుర్గదాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# చివరి శ్వాస వరకు పోరాడిన యోధుడు నర్ర రాఘవరెడ్డి

## సిపిఎం కార్యదర్శి సాగర్ల లింగస్వామి

మునుగోడు క్రైమ్ మిర్రర్: నమ్ముకున్న ఆశయం కోసం తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ ఎత్తిన ఎర్రజెండా దించకుండా పోరాటాలు నిర్వహించిన యోధుడు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్ర రాఘవరెడ్డి అని సిపిఎం మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ అన్నారు. బుధవారం నర్రా రాఘవరెడ్డి 10 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా ప్రతినిధి అంటే నర్ర రాఘవరెడ్డి లాగా ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా కాలం కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు.ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో , ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని గుర్తు చేశారు . కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాన్ని తరిమికొట్టేందుకు నర్రా రాఘవరెడ్డిని ఆదర్శంగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , వరికుప్పల ముత్యాలు , యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి , యాట యాదయ్య , నరేష్ తదితరులు ఉన్నారు.



వీరనారీమణుల ఆశ సాధన సమితి ఆధ్వర్యంలో

# ఈనెల 10 న ఖమ్మంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవం

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఈనెల 10వ తేదీన వీరనారిమల ఆశా సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం లోని నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10.30 గంటలకు పూలే జయంతి ఉత్సవ వేడుక ఘనంగా నిర్వహిస్తున్నట్లు LHPS రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రూ నాయక్ పేర్కొన్నారు.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ వినోద్ కుమార్, ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా ద్వారా జోహారా, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ యమునా కాట్రగడ్డ, డాక్టర్ ధాత్రి లు హాజరు కానున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు..

# రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ పాలన

**కాళేశ్వరం వృధా ప్రాజెక్ట్ అంటూ దుష్ప్రచారం**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో నష్టపోతున్న రైతులు**

**మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శలు**

నిజామాబాద్: రైతు సంక్షేమం కోసం కేసీఆర్ అధికారంలో ఉండగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని నిజామాబాద్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘతన కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. అయితే ఇవేవీ పట్టించుకోకుండా కాంగ్రెస్ ముందుకు సాగడంతో దౌర్భాగ్యం నెలకొందని అన్నారు. బుధవారం నాడిక్కడ మాట్లాడుతూ..రైతులను ఆదుకునేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు. ధాన్యం పండించిన రైతులను ఆదుకోని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమకార్యక్రమాల వల్ల ధాన్యం దిగుబడులు పెరిగాయన్నారు. కానీ ఇప్పుడు పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాళేశ్వరంను వృథా ప్రాజెక్టుగా చూపి పబ్బం గడుపుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రెలు పంపిణీ చేశారన్నారు. చేపల పెంపకంతో మత్స్యకారులను ఆదుకున్నామని అన్నారు. ఇలా కులవృత్తులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్‌దని అన్నారు.అన్ని వర్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు చేసి అమలు చేశారని వివరించారు.

క్రైమ్ మిర్రర్

ఆదిలాబాద్ జిల్లా ఎడిషన్ కొరకు

విలేకరులు కావలెను

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా

ఆదిలాబాద్ జిల్లా ,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, నిర్మల్ జిల్లా , మంచిర్యాల జిల్లా , కేంద్రాలతో పాటు ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని నియోజక వర్గాల నుండి,కోల్ బెల్ట్ ప్రాంతాలనుండి,అలాగే ప్రధాన ప్రాంతాల తో పాటు, నాలుగు జిల్లాలలోని అన్ని మండల కేంద్రాల నుండి విలేకరులు కావలెను.

సంప్రదించ వలసిన మొబైల్ నెంబర్,

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో,

7800381001